అసలైన సమరానికి తెర

నేడు భారత్, సౌతాఫ్రికా జట్ల మధ్య సూపర్-8 పోరు



7

మానేరు
# జనత ®
తెలుగు దినపత్రిక  ఇది జనం గొంతుక

సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..
ప్రోత్సాహకులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

22.2.2026 ఆదివారం Sunday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 304 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar



# కష్టపడే వారికే పదవులు

## కాంగ్రెస్‌లో ఏ లిస్టులూ ఉండవు.. ఉండేది ఒక్క మెరిట్ లిస్టే

అవకాశాలను అందిపుచ్చుకుని సాగాలి

డీసీసీ అధ్యక్ష పదవి ఎదిగేందుకు తొలిమెట్టు

ఎవ్వరికైనా మెరిట్ లిస్ట్ ప్రకారమే అవకాశం

గాంధీల కుటుంబంపై బీజేపీ కుట్రలను తిప్పికొట్టాలి

డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో సీఎం రేవంత్



**జనతా న్యూస్, వికారాబాద్ :** భారతదేశ ఆత్మ గ్రామాల్లోనే ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. గాంధీ సిద్ధాంతాలను విశ్వసించే పార్టీ కాంగ్రెస్ అని ఆయన గుర్తుచేశారు. రిజర్వేషన్లను రద్దు చేయాలనే కుట్ర జరుగుతోందని విమర్శించారు.రెండు తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం వికారాబాద్ జిల్లా అనంతగిరిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఈ శిక్షణ డీసీసీ అధ్యక్షులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. వారి అవకాశాలను మెరుగు పరుచుకునేందుకు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పార్టీ విధానాలు, ప్రజల సమస్యలపై చర్చించేందుకు ఈ తరగతులు సహాయపడతాయని సీఎం అన్నారు. గాంధీజీపై లాఠీలు ఎత్తడానికి బ్రిటిషర్లు బయపడ్డారని, దేశభక్తులమని అనుకునే కొందరు తూటాలతో గాంధీని చంపారని విమర్శించారు. పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయని, గాంధీ ఆలోచనలపై కూడా భిన్నాభిప్రాయాలు చెప్పినవారు

మిగతా 2 లో

# గ్లోబల్ సౌత్ గళం గట్టిగా వినిపిద్దాం

## సరికొత్త శిఖరాలకు భారత్-బ్రెజిల్ సంబంధాలు

గణనీయంగా పెరిగిన ద్వైపాక్షిక వాణిజ్యం

ప్రధాని మోదీ, బ్రెజిల్ అధ్యక్షుడు లులా విస్తృత చర్చలు

కీలక వాణిజ్య ఒప్పందాలపై సంతకాలు

ఐదేళ్లలో 20 బిలియన్ డాలర్ల వాణిజ్యం లక్ష్యం



కలిసి పనిచేయడం ద్వారా గ్లోబల్ సౌత్ స్వరాన్ని బలోపేతం చేద్దా మని బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసి యో లులా డా సిల్వా తో ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. శనివారమిక్కడ హైదరాబాద్ హౌస్ లో భారత్- బ్రెజిల్ దేశాల మధ్య ద్వైపాక్షిక చర్చలు, ప్రతినిధుల స్థాయి సమావేశాలు జరిగిన అనంతరం ప్రధాని మోడీ మాట్లాడుతూ ప్రెసిడెంట్ లులాను, వారి డెలిగేషన్ను భారతదేశానికి స్వాగతిస్తున్నందుకు నేను చాలా సంతోషంగా ఉన్నాను. గత సంవత్సరం బ్రెజిల్లో మీరు నాకు పంచిన ఆత్మీ యత, గౌరవం, ఆప్యాయతకు నేను ఎప్పటికీ కృతజ్ఞుడిని అని అన్నారు.





# అన్ని దేశాలపై 3 0 శాతం సుంకాలు

సుంకాలు వెంటనే అమల్లోకి..

సుప్రీం తీర్పు తర్వాత ట్రంప్ ప్రకటన

సుప్రీం తీర్పుపై ట్రంప్ తీవ్ర నిరాశ

వాణిజ్య దిగ్బంధం విధిస్తానని హెచ్చరిక

## ప్రధాని మోదీ రాజీపడ్డారు

18 రోజులు వేచి ఉంటే ఏకపక్ష ఒప్పందం

ట్రేడ్ డీల్ ఒప్పందంపై కాంగ్రెస్ విమర్శలు

.. వివరాలు 3లో



## ఢిల్లీలో ఉగ్ర కుట్రకు లష్కరే ప్లాన్

ఆలయాలే లక్ష్యంగా దాడికి స్కెచ్

నిఘా వర్గాల హెచ్చరికలు జారీ

ఇతర నగరాల్లోనూ పేలుళ్లకు కుట్ర

.. వివరాలు 3లో

## పసి పిల్లలపై లైంగిక దాడులు

33 మంది బాలలకు నరకం చూపిన దంపతులు

మరణశిక్ష విధించిన సీబీఐ కోర్టు

.. వివరాలు 3లో

# కామారెడ్డిలో ఉద్రిక్తత

## కాంగ్రెస్, బీజేపీ మధ్య పొలిటికల్ వార్

ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద ఇరు వర్గాల తోపులాట

ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి హౌస్ అరెస్ట్

రెచ్చిపోయిన బీజేపీ కార్యకర్తలు స్థానిక కాంగ్రెస్ నేత కారు ధ్వంసం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్రావు, బీజేఎల్పీ నేత ఏలేటి, ఎంపీ ఈటల హౌస్ అరెస్ట్



కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి క్యాంప్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు గీరెడ్డి మహేందర్‌రెడ్డి ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి వచ్చారు. ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.

## అవినీతి నిరూపిస్తే వెంటనే రాజీనామా

3

ప్రజలకు ఎవరేంటో తెలుసు

తనపై దాడి చేసేందుకు షబ్బీర్ కుట్ర

ఇక ప్రజల్లో ఉంటే తేల్చుకుంటా

తనకేదైనా జరిగితే సీఎం రేవంత్‌దే బాధ్యత

కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి హెచ్చరిక

### తెలుగు మాట్లాడటం అలవాటు కాదు..

# అది గౌరవం

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ప్రత్యేకం (ఫిబ్రవరి 21)

భాషోద్యమ స్ఫూర్తితో.. నవతరం బాటలో తెలుగు ప్రగతి!

"మాతృభాష నిలిస్తే జాతి నిలుస్తుంది; మాతృభాష వెలిగితే సంస్కృతి వెలుగుతుంది."

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం కేవలం గత స్మృతులను నెమరువేసుకునే రోజు మాత్రమే కాదు; మన మాతృభాషను ఆధునిక ప్రపంచానికి అనుగుణంగా ఎలా తీర్చిదిద్దుకోవాలో ఆలోచించాల్సిన బాధ్యతను గుర్తుచేసే రోజు. భాష అనేది నిరంతర ప్రవాహం. సంప్రదాయాలను గౌరవిస్తూనే, కొత్త మార్గాలను ఆహ్వానించినప్పుడే అది సజీవంగా నిలుస్తుంది.





యాంసాని శివ కుమార్, ఎడిటర్, జనతా డైలీ

# వివిధ ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

## కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, జనత న్యూస్: జిల్లాలో అమలులో ఉన్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. భూసేకరణ విషయంలో ఎక్కడా జాప్యం జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. శనివారం సాయంత్రం కరీంనగర్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కరీంనగర్, హుజురాబాద్ ఆర్డీవోలు, భూసేకరణ, ఇరిగేషన్ అధికారులతో జిల్లాలోని ప్రాజెక్టుల భూసేకరణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ వరద కాలువ, మిడ్ మానేరు రిజర్వాయర్, మోతే ప్రాజెక్టు కెనాల్స్, గౌరవెల్లి రిజర్వాయర్ కెనాల్స్, చొక్కారావు ఎత్తిపోతల పథకం పనులు, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు అదనపు పనులకు సంబంధించిన భూసేకరణ స్థితిగతులను పూర్తిస్థాయిలో సమీక్షించారు. ప్రతి ప్రాజెక్టులో భూసేకరణ ఎంతవరకు పూర్తయిందో వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్, పనుల వేగాన్ని పెంచేందుకు అవసరమైన చర్యలపై అధికారులకు మార్గదర్శనం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్న నేపథ్యంలో అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ప్రాజెక్టుల కెనాల్స్ నిర్మాణం పూర్తయితే రైతులకు పెద్దఎత్తున ప్రయోజనం కలుగుతుందని, ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. భూసేకరణలో ఎటువంటి జాప్యం జరగకుండా సమయపాలనతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో భూసేకరణ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్ ప్రకాష్, కరీంనగర్ ఆర్డీవో కె. మహేశ్వర్, హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, ఇరిగేషన్ శాఖ ఈఈలు రఫిక్, సంతోష్ ప్రకాష్, డిఈ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత

## విద్యావ్యవస్థలో సమూల మార్పులకు సర్కార్ శ్రీకారం

## డైట్‌కు మహర్దశ: ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



కరీంనగర్, జనత న్యూస్: మారుతున్న కాలమాన పరిస్థితులు, పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్)లో రూ.13.39 కోట్లతో చేపట్టనున్న ఆధునీకరణ పనులకు జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, విద్యాసంస్థల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యమన్నారు. డైట్ సంస్థ ఆధునీకరణతో ఉపాధ్యాయుల శిక్షణా ప్రమాణాలు మెరుగై, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా దోహదపడుతుందని తెలిపారు. విద్యా రంగంలో నాణ్యత పెంపు ద్వారా సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తుల్లో గౌరవప్రదమైనదని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత గురువులదేనని ఎమ్మెల్యే గుర్తు చేశారు. తరగతి గదుల్లో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ఒక విద్యార్థి జీవితాన్ని మార్చే శక్తి ఉపాధ్యాయుడికే ఉంటుందని అన్నారు. పాఠ్యాంశాల బోధనలో కొత్త విధానాలను అవలంబిస్తూ ఉపాధ్యాయులు తమ ప్రావీణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైట్ ప్రిన్సిపల్ శ్రీరాం మొండయ్య, తిమ్మాపూర్ ఎంపీడీఓ మల్హోత్ర, మహాత్మా నగర్ సర్పంచ్ పొన్నాల సంపత్, టీజీఈడబ్ల్యూఐడీసీ ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ కృష్ణకుమార్, ఏఈ సయ్యద్ మక్దుమ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసమే చట్టాలు




కరీంనగర్, జనత న్యూస్: ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ తనకు మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగ, ఆర్థిక స్థితి, మతం వంటి భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికీ సామాజిక న్యాయం అందించేందుకు చట్టాలు రూపొందించబడ్డాయని, చట్టం ముందు అందరూ సమానులేనని తెలిపారు. న్యాయవాదిని నియమించుకునే ఆర్థిక స్తోమత లేని నేరారోపితులకు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టమ్ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉందని వివరించారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని, ఏవైనా చట్టపరమైన సమస్యలు ఎదురైతే జాతీయ న్యాయ సేవాధికార సంస్థ టోల్‌ఫ్రీ నంబర్ 15100 ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ తనకు మహేష్‌తో పాటు షీ టీమ్ పోలీస్ కానిస్టేబుళ్లు స్వప్న, అరుణ, కళాశాల వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

## తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి21 :** జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ మీడియా అకాడమి కట్టుబడి ఉందని చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారంనాడు తెలంగాణ మీడియా అకాడమిలోని కాన్ఫరెన్సు హాలులో 2వ పాలకమండలి సమావేశం చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలోని 8 జిల్లాలకు చెందిన జర్నలిస్టులకు శిక్షణా కార్యక్రమాలు, వివిధ అంశాలపై 7 వర్క్ షాప్ లు, 12 మంది సీనియర్ జర్నలిస్టులు చేసిన సేవలను రాబోయే తరాలకు తెలియపర్చాలనే ఉద్దేశ్యంతో వారి జీవితాలపై మోనోగ్రాఫ్స్ ముద్రించినట్లు ఆయన తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమంలో భాగంగా విడతల వారీగా 120 మంది మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం, 5 సంవత్సరాల కాల పరిమితితో నెలకు 3 వేల రూపాయల పెన్షన్ సదుపాయం కల్పించినట్లు ఆయన వివరించారు. అదే విధంగా అనారోగ్యం, ప్రమాదాలకు గురైన 19 మంది జర్నలిస్టులకు ఆర్థిక సహాయం చేశామన్నారు. అకాడమి భవన నిర్వహణలో భాగంగా 250 మంది సీటింగ్ కెపాసిటీ గల ఆడిటోరియం అ÷-దదెకు ఇవ్వడానికి సమావేశంలో చర్చించగా కమిటీ సభ్యులు తమ ఆమోదం తెలుపడం పట్ల కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వర్కింగ్ కౌన్సిల్ సభ్యులు మీడియా అకాడమి భవన నిర్వహణలో భాగంగా ఆడిటోరియం అద్దెకు ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేస్తునే ఈ విధానం పూర్తిగా ఆన్ లైన్ విధానం ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకునే విధంగా మీడియా అకాడమి వెబ్ సైట్లో ఆయా తేదీలు, సమయ పాలనని పొందుపర్చాలని సూచించారు. అప్పుడే పూర్తి పారదర్శకత చేకూరుతుందని వారు వెల్లడించారు. అందుకోసం ప్రభుత్వ ఆధీనంలోని రవీంద్రభారతి, జె.ఎన్.టి.యూ., సురవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయాకు సంబంధించిన విధి, విధానాలను అధ్యయనం చేసి అ÷-దదెకు సంబంధించిన విధి విధానాలను రూపొందించాలని మీడియా అకాడమి కార్యదర్శికి సూచించారు. ఈ పాలక మండలి సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ శ్రీమతి సి.హెచ్. ప్రియాంక, ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం డిపార్టుమెంట్ హెడ్ డాక్టర్ సతీష్ కుమార్ తల్లాడి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయ జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ ఇంచార్జి హెడ్ డా. సునిల్ కుమార్ పోతన, దూరదర్శన్ కేంద్ర ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ శ్రీమతి ఎ. చాందిని, ఆల్ ఇండియా రేడియో ప్రోగ్రామ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్. రమేష్ సుంకసారి, స్పెషల్ గెస్ట్ వీర నారి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయం జర్నలిజం డిపార్టుమెంట్ హెడ్ బి.వి. కృష్ణాజీరావు, తెలంగాణ మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.



# "తెలుగు మాట్లాడటం అలవాటు కాదు.. అది గౌరవం."

## అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ప్రత్యేకం (ఫిబ్రవరి 21)

### భాషోద్యమ స్ఫూర్తితో.. నవతరం బాటలో తెలుగు ప్రగతి!

**"మాతృభాష నిలిస్తే జాతి నిలుస్తుంది; మాతృభాష వెలిగితే సంస్కృతి వెలుగుతుంది."**

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం కేవలం గత స్మృతులను నెమరువేసుకునే రోజు మాత్రమే కాదు; మన మాతృభాషను ఆధునిక ప్రపంచానికి అనుగుణంగా ఎలా తీర్చిదిద్దుకోవాలో ఆలోచించాల్సిన బాధ్యతను గుర్తుచేసే రోజు. భాష అనేది నిరంతర ప్రవాహం. సంప్రదాయాలను గౌరవిస్తూనే, కొత్త మార్గాలను ఆహ్వానించినప్పుడే అది సజీవంగా నిలుస్తుంది.

### చరిత్ర చెబుతున్న పాఠం

1952లో బెంగాలీ భాషా ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల స్మారకార్థం యునెస్కో ఫిబ్రవరి 21ను అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా ప్రకటించింది. తమ భాష కోసం ప్రజలు ప్రాణత్యాగం చేసిన ఆ చరిత్ర మనకు ఒకే సందేశం ఇస్తోంది--- భాష అంటే గౌరవం, గుర్తింపు, స్వాభిమానం. నేడు ప్రపంచవ్యాప్తంగా వేలాది భాషలు అంతరించిపోతున్న నేపథ్యంలో ఆ స్ఫూర్తి మరింత ప్రాసంగికమైంది.

ప్రపంచంలోని భాషల్లో దాదాపు 40% అంతరించిపోతున్నాయన్న యునెస్కో హెచ్చరిక భాషా పరిరక్షణ అత్యవసరతను తెలియజేస్తోంది.

### నవతరం -- నవభాష

నేటి యువత తెలుగును పాఠ్యపుస్తకాల పరిమితిలో కాకుండా, టెక్నాలజీ ప్రపంచంలోనూ ముందుకు తీసుకెళ్తోంది. సాఫ్ట్‌వేర్ కోడింగ్ నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వరకు తెలుగు తన స్థానాన్ని బలంగా చాటుకుంటోంది. ఇది భాషకు లభిస్తున్న కొత్త ఊపిరి.

డిజిటల్ విప్లవం: గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు తెలుగుకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారు తమ మాతృభాషలోనే సమాచారాన్ని పొందుతున్నారు.

సృజనాత్మకత: పాడ్‌కాస్ట్‌లు, యూట్యూబ్ ఛానెల్‌లు, సోషల్ మీడియా వేదికలు తెలుగుకు కొత్త రూపం ఇస్తున్నాయి.

విద్యా ప్రాధాన్యం: మాతృభాషలో చదువుకున్న పిల్లలు విషయాలను వేగంగా అర్థం చేసుకుంటారని శాస్త్రీయంగా నిరూపితమైంది. అందుకే విద్యా విధానంలో తెలుగుకు పెద్దపీట అవసరం.

### భాషోద్యమ స్ఫూర్తి

భాషా ఉద్యమకారుల త్యాగాలు మనకు ఒకే సందేశాన్ని ఇస్తాయి---భాష మన హక్కు, మన బాధ్యత. ఆ స్ఫూర్తిని విద్యా వ్యవస్థలోనూ, పరిపాలనలోనూ అమలు చేయాలి. అమ్మ భాషలో బలమైన పునాది వేస్తేనే ఆలోచనలో స్వతంత్రత, జ్ఞానంలో లోతు వస్తాయి.

"భాష అనేది సమాజానికి వెన్నెముక. అది బలంగా ఉన్నప్పుడే జాతి గర్వంగా నిలుస్తుంది."

### ప్రగతి పథంలో ముందుకు

మన మాతృభాషను కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరం చేయాల్సిన పనులు స్పష్టమైనవే:

గౌరవభావం: తెలుగులో మాట్లాడటాన్ని గర్వంగా భావిద్దాం.

సాహిత్య ప్రోత్సాహం: కొత్త తరం రచయితలు, కవులు, సృజనకారులను ప్రోత్సహిద్దాం.

అనువాద యజ్ఞం: ప్రపంచ విజ్ఞానాన్ని తెలుగులోకి, తెలుగు గొప్పతనాన్ని ఇతర భాషల్లోకి తీసుకెళ్దాం.

టెక్నాలజీ వినియోగం: డిజిటల్ యుగంలో తెలుగు వినియోగాన్ని పెంచి, ప్రతి వేదికపై భాషను బలపరుద్దాం.

### ముగింపు: మన భాష -- మన గౌరవం

మాతృభాష అనేది కేవలం మాటల సమాహారం కాదు; అది మన సంస్కృతి, మన గుర్తింపు, మన ఆత్మ. పరభాషల వెలుగులో మన అమ్మభాష వెలుగు మసకబారకుండా కాపాడుకోవడం మనందరి బాధ్యత. గుండె నిండా తెలుగుతనం, గొంతు నిండా తెలుగు పలుకులు ఉన్నప్పుడే మాతృభాషా దినోత్సవానికి నిజమైన అర్థం ఉంటుంది.



భాషను కాపాడుకోవడం అంటే జాతి గౌరవాన్ని కాపాడుకోవడమే.

రాబోయే తరాలకు మనం అందించగల గొప్ప వారసత్వం మన మాతృభాషే.

ఈ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా---

మన మూలాలను గౌరవిస్తూ, ప్రపంచ వేదికపై తెలుగు జెండాను గర్వంగా ఎగురవేద్దాం!

యాంసాని శివ కుమార్,
ఎడిటర్, జనతా డైలీ

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com